www.jananinadam.com

RNI NO:TGTEL/25/A0870

Follow :

జనినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి అయుధం

తెలుగు దినపత్రిక

జిల్లా వారిగా విలేకర్లు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ. అవినీతి పై సమరాన్ని సాగిస్తున్న జనినాదం తెలుగు దినపత్రికలో చేయుటకు అను భవం ఉన్న ఆసక్తి గత వారికి అవకాశం కలదు. అన్ని జిల్లా లు,డివిజన్లు, మున్నిపల్ మరియు మండలాల వారిగా విలేకరుల కావలేను,

సంప్రదించాల్సి నెంబర్

9550100197,9490111460

శుక్రవారం 01-09 - 2026

సంపుటి : 2 సంచిక : 141

ఆసిఫాబాద్ Asifabad

హైదరాబాద్ Hyderabad

ఎడిటర్ : జాధవ్ రోహిదాస్ Editor: JADAV ROHIDAS

పేజీలు : 04

వెల: రూ.2.00

Simultaneously published from ,Asifabad, Karimnagar, Adilabad , www.jananinadam.com



2వ పేజీలో...

మహేశ్ గౌడ్, అద్దంకి దయాకర్ లపై పరువునష్టం పిటిషన్లను కోర్టు స్వీకరించింది: హరీశ్‌రావు

తాను క్షుద్ర పూజలు చేశానంటూ తప్పుడు ప్రచారం చేశారంటూ హరీశ్ మండిపాటు

ప్రజా సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే ఇలాంటి నిందలు వేస్తున్నారని విమర్శ

ఇప్పటి వరకు డిప్యూటీ స్పీకర్ నియామకం చేపట్టకపోవడం దారుణమని వ్యాఖ్య

తాను క్షుద్ర పూజలు చేశానంటూ తప్పుడు ప్రచారం చేసిన పీసీసీ అధ్య క్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్లపై ఆధారాలతో క్రిమినల్ పరువు నష్టం పిటిషన్ దాఖ లు చేయగా, కోర్టు విచారణకు స్వీక రించిందని మాజీ మంత్రి, బీఆర్ ఎస్ నేత హరీశ్ రావు తెలిపారు తెలిపారు.



2వ పేజీలో...

గణేష్ నిమజ్జనం సేవల్లో హైడ్రా

పహారాలో 234 మంది హైడ్రా స్విమ్మర్లు

వీరికి తోడు 51 డీఆర్ఎఫ్ బృందాలు

హైదరాబాద్, సెప్టెంబరు 24: భక్తిశ్రద్ధలతో పూజలసంతరం గణనాథుడి నిమజ్జన కార్యక్రమానికి నగర ప్రజలు సిద్ధమౌతున్నారు. ఇప్పటికే కొన్ని విగ్రహాలు నిమజ్జనం పూర్తి చేయగా.. శుక్రవారం ప్రధాన నిమజ్జన ఘట్టం ప్రారంభం కానుంది. భక్తుల ఆధ్యాత్మిక ఉత్సాహానికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా హైడ్రా ఏర్పాట్లు చేసింది.

సుప్రీం తీర్పుతో దానంకు షాక్



2వ పేజీలో...

అనర్హతపై హైకోర్టు తీర్పును సమర్థించిన అత్యున్నత న్యాయస్థానం

ఖైరతాబాద్కు ఉపఎన్నిక అనివార్యమంటూ ప్రకటన.. ఎన్నికకు సిద్ధమని దానం వెల్లడి

హైదరాబాద్ 24: ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అనర్హత వ్యవహారంలో సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. తనపై అనర్హత వేటు వేస్తూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ దానం దాఖలు చేసిన పిటిషన్ ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. దీంతో ఖైరతాబాద్ నియోజకవర్గానికి ఉపఎన్నిక జరిగే పరిస్థితి ఏర్పడింగత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ టికెట్పై

కాంస్యం గెలిచిన భారత మెన్స్ బ్యాడ్మింటన్ జట్టుకు

రాష్ట్రపతి అభినందనలు..!



ఆసియా క్రీడల లో కాంస్య పతకం గెలిచిన భారత పురుషుల బ్యాడ్మింటన్ జట్టు కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అభినందనలు తెలియజేశారు. ఈ విజయం జట్టు దృఢ సంకల్పానికి నిదర్శనమని అన్నారు. ఈ విజయం జట్టు పట్టుదల, పోరాట పటిమను ప్రతిబింబిస్తుంది. ఈ గర్వించదగ్గ విజయంలో ప్రతి సభ్యుడు విలువైన కృషిచేశారు. భవిష్యత్తులో జట్టు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నా' అని పేర్కొన్నారు.

ఎన్నికల సంఘం యాప్ పై

మరోసారి వివాదం..



ఓటు హక్కులు హరించివేస్తున్నారని శశి థరూర్ ఫైర్

ఎన్నికల సంఘం తీసుకొచ్చిన జ్ఞx చీవ్ సాఫ్ట్వేర్ పై వివాదం

పేర్ల తొలగింపు, కొత్త ఓటర్ల చేరిక అన్నీ ఎన్నికల ప్రధాన కమిషనర్ స్థాయిలోనే జరుగుతున్నాయని ఆరోపణలు

పౌరుల ప్రాథమిక హక్కులు ప్రమాదంలో పడుతున్నాయన్న శశి థరూర్

2వ పేజీలో...



ఖైరతాబాద్ గణేష్ ఉత్సవాల్లో కేటీఆర్

సుఖసంతోషాలతో పండుగ జరుపుకోవాలి..

తెలంగాణలో సుభిక్షంగా వర్షాలు కురవాలి

రైతులు బాగుండాలి..

హైదరాబాద్లో ప్రజలంతా శాంతి, సామరస్యంతో జీవించాలి

హైదరాబాద్ 24: ఖైరతాబాద్ గణేష్ ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని ఖైరతాబాద్ మహాగణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ సమితి చైర్మన్, నిర్వాహకులు, ప్రముఖులు, వేలాది మంది భక్తులు కేటీఆర్కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణతోపాటు దేశవ్యాప్తంగా సుభిక్షంగా వర్షాలు కురవాలని, రైతులు అన్ని విధాలా బాగుండాలని ఆకాంక్షించారు. ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని వినాయకుడిని ప్రార్థించినట్లు తెలిపారు. హైదరాబాద్ నగరంలో వివిధ కులాలు, మతాలు, వర్గాలకు చెందిన ప్రజలు ఎలాంటి విభేదాలకు తావులేకుండా కలిసిమెలిసి

2వ పేజీలో...

ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన ఎన్నికల సంఘమే

నిరంకుశంగా మారుతున్నది



హైదరాబాద్24: ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యంగా చెప్పుకునే మన దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన ఎన్నికల సంఘం తీరు దాదాపు నియంతృత్వ ధోరణిలోకి వెళు బిన్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారం చూడండి ముగ్గురు ఎన్నికల కమిషనర్లలో ఇద్దరు వదేవదే అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నప్పుడు, ఎన్నికల సంఘం పనితీరును నరిదిద్దాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ముగ్గురిలో ఇద్దరు ఒక నిర్ణయానికి వ్యతిరేకంగా ఉన్నప్పుడు అది మెజారిటీ కాదా ఇప్పటివరకు మెజారిటీ అంటే ఇదే కదా. ఇప్పుడు దాని నిర్వచనం కూడా మారుతున్నట్టుందని పేర్కొన్నారు. ఓటర్ల నమోదు, తొలగింపు, తొలగించిన ఓట్లను తిరిగి చేర్చడం వంటి అంశాల్లో నందేహాలకు తావిచ్చేలా నిర్ణయాలు తీసుకుంటే, 'అసలు మనం ఇంకా ప్రజాస్వామ్యం లోనే ఉన్నామా అంటూ అనుమానం వ్యక్తం చేశారు. దేశ భవిష్యత్తును ప్రజాస్వామ్య పరిరక్షణ బాధ్యత ఉన్న సంస్థ పునాదులే బలహీనపడుతున్న పరిస్థితిలో దాని నిర్ణయాలకు వదిలేయలేమని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు రాజకీయ పార్టీలు, రాజ్యాంగ నంస్థలు, పౌర నంఘాలు, ముఖ్యంగా నుప్రీంకోర్టు కలిసి ముందుకు రావాలని ఆయన ఆకాంక్షించారు. తెలంగాణాలో ఓట్ల తొలగింపుపైనా కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. ' తెలంగాణలో అత్యధిక ఓట్ల తొలగింపులు బీఆర్ఎస్ గెలిచిన స్థానాల్లోనే ఉండటం ఆశ్చర్యం కలిగించలేద' అని అన్నారు. తెలంగాణలో ప్రస్తుతం ఒకే పోరాటం జరుగుతు న్నదని, అది ' కేసీఆర్ వర్సెస్ అందరూ' అని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎ నన్ను ఓడించేందుకు కాంగ్రెస్, బీజేపీలు కలిసి అనైతిక, అక్రమ, బహిరంగంగా వ్రకటించని కుమ్మక్కుకు పాల్పడ్డాయని

ఆయిల్ పామ్ రైతుల నోట్లో మట్టి కొట్టేలా కేంద్ర నిర్ణయం : మంత్రి తుమ్మల

: రైతులను ఆయిల్ పామ్ వైపు ప్రోత్సహిస్తూ.. అదే రైతుల ప్రయోజనాలకు విఘాతం కలిగించే విధానాలు ఎందుకు?

: దిగుమతి సుంకం తగ్గింపుతో దేశీయ ఆయిల్ పామ్ రైతులకు ధరలపై ఒత్తిడి పడే అవకాశం

: రాష్ట్రం 44 శాతం దిగుమతి సుంకం కోరుతుంటే.. కేంద్రం 16.5 శాతం నుంచి 11 శాతానికి తగ్గించింది


: కేంద్ర నిర్ణయం ఆయిల్ పామ్ రైతుల్లో అనిశ్చితిని పెంచే అవకాశం

: దిగుమతి సుంకం తగ్గింపు నిర్ణయాన్ని కేంద్రం తక్షణమే పునరాలోచించాలి

: రైతులను ఆయిల్ పామ్ వైపు మళ్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు

: రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నాలకు కేంద్ర దిగుమతి సుంకం తగ్గింపు ప్రతికూలంగా మారే అవకాశం

హైదరాబాద్24: ఆయిల్ పామ్ రైతుల ప్రయోజనాలను దెబ్బతీసేలా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ముడి పామాయిల్ దిగుమతి సుంకం తగ్గింపు నిర్ణయంపై తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవైపు దేశంలో ఆయిల్ పామ్ సాగును విస్తరించాలని, రైతులను ఈ పంట వైపు మళ్లించాలని రాష్ట్రాలకు సూచిస్తూ.. మరోవైపు విదేశాల నుంచి దిగుమతి చేసుకునే



2వ పేజీలో...

పామాయిల్పై సుంకాన్ని తగ్గించడం కేంద్ర ప్రభుత్వ ద్వంద వైఖరికి నిదర్శనమని మంత్రి మండిపడ్డారు."రైతును ఆయిల్ పామ్ సాగు చేయమని ప్రోత్సహిస్తారు.. కానీ రైతు పండించిన గెలలకు గిట్టుబాటు ధర వచ్చే పరిస్థితులను మాత్రం కేంద్రం దెబ్బతీస్తోంది. ఒక చేత్తో రైతును ఆయిల్ పామ్ వైపు నడిపిస్తూ.. మరో చేత్తో దిగుమతి సుంకం తగ్గించి విదేశీ పామాయిల్కు మార్కెట్ను సులభతరం చేయడం ఏ విధమైన రైతు అనుకూల విధానం?" అని మంత్రి ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వం తీసుకున్న తాజా

నర్రా రవి మృతి పట్ల సంతాపం తెలిపి, తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



సిద్దిపేట 24: సికింద్రాబాద్ యశోద ఆసుపత్రి లో మృత దేహానికి నివాళు అర్పించి, కుటుంబాన్ని ఓదార్చిన హరీష్ రావు.సిద్దిపేట పట్టణ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు భవన నిర్మాణ సంఘం కార్మిక నాయకులు నర్ర రవి ముదిరాజ్ హార్ట్ స్ట్రోక్ తో సికింద్రాబాద్ యశోద ఆసుపత్రి లో చికిత్స పొందుతు మృతి చెందాడు. మృతి విషయం తెలుసుకున్న హరీష్ రావు యశోద ఆసుపత్రి కి చేరుకొని మృత దేహానికి నివాళ్లు అర్పించారు, శోక నంద్రం లో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చారు, ఆయన మృతి పట్ల తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ సంతాపం తెలిపారు. నర్ర రవి మృతి బాధాకరమని, బిఆర్ ఎన్ పార్టీ కి, ముదిరాజ్ నమాజానికి, భవన నిర్మాణ సెంట్రింగ్ కార్మికుల కు తీరని లోటని, ఎంతో మంది కార్మికులకు ఉపాది కలిపించారని, పార్టీ కి, కార్మికుల కు చేసిన సేవలను కొనియాడారు, పార్టీ కి తీరని లోటన్నారు, కుటుంబానికి అన్ని విధాలుగా అండగ ఉంటానని, వ్రగాఢ సానుభూతి ని తెలియజేశారు.

ఆయిల్ పామ్ రైతుల నోట్లో మట్టి కొట్టేలా కేంద్ర నిర్ణయం : మంత్రి తుమ్మల

మొదటిపేజీ తరువాయి...

నిర్ణయంతో క్రూడ్ పామ్ ఆయిల్‌పై మొత్తం దిగుమతి సుంకం 16.5 శాతం నుంచి 11 శాతానికి తగ్గింది. దీంతో దిగుమతి చేసుకునే పామాయిల్‌కు పోటీ ప్రయోజనం పెరిగి, దేశీయంగా ఆయిల్ పామ్ గెలల ధరలపై ఒత్తిడి ఏర్పడే అవకాశం ఉందని మంత్రి తెలిపారు.“తెలంగాణ ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి దిగుమతి సుంకాన్ని పెంచాలని కోరుతున్న సమయంలో కేంద్రం సుంకాన్ని తగ్గించడం బాధ్యతారాహిత్యమైన నిర్ణయం. రైతులకు ధర భరోసా కల్పించాల్సిన సమయంలో విదేశీ దిగుమతులకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకోవడం ద్వారా కేంద్రం ఎవరికి ప్రయోజనం కల్పించాలనుకుంటోంది?'' అని తుమ్మల ప్రశ్నించారు.ఆయిల్ పామ్ అనేది సాధారణంగా ఒక సీజన్‌లో పండించి విక్రయించే పంట కాదని, రైతు సంవత్సరాల పాటు పెట్టుబడి పెట్టి, నీరు, ఎరువులు, నిర్వహణ ఖర్చులు భరిస్తూ సాగు చేసే దీర్ఘకాలిక పంట అని మంత్రి పేర్కొన్నారు. ఇలాంటి పంటకు మార్కెట్ ధరపై విధానపరమైన స్థిరత్వం కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు.“ఈరోజు మొక్క నాటిన రైతు రేపే పంట అమ్మడు. సంవత్సరాల పాటు పెట్టుబడి పెట్టిన తర్వాత మార్కెట్ విధానాలను మార్చేస్తే నష్టపోయేది రైతే. రైతుకు ధర భరోసా ఇవ్వకుండా, దిగుమతులకు 92తలుపులు మరింత విస్తరించడం రైతు ప్రయోజనాలకు విరుద్ధం” అని మంత్రి స్పష్టం చేశారు.తెలంగాణ ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగును రాష్ట్రంలో పెద్ద ఎత్తున విస్తరిస్తోందని మంత్రి తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 3.20 లక్షల ఎకరాల్లో 88 వేలకుపైగా రైతులు ఆయిల్ పామ్ సాగు చేస్తున్నారని, దేశంలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణంలో తెలంగాణ ముందంజలో ఉందని తెలిపారు.రైతులను ఆయిల్ పామ్ వైపు మళ్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడి రాయితీలు, నాట్ల విస్తరణ, డ్రిప్ ఇరిగేషన్, మౌలిక సదుపాయాలు, ప్రాసెసింగ్ యూనిట్లు, రిఫైనరీలు వంటి అనేక చర్యలు చేపడుతోందని మంత్రివివరించారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఔఓఐ–ూాఖ ద్వారా దేశీయ ఆయిల్ పామ్ ఉత్పత్తిని పెంచి, వంట నూనెల దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడమే లక్ష్యంగా ప్రకటించింది.“కేంద్రం ప్రకటించే లక్ష్యాలు ఒకలా.. అమలు చేసే విధానాలు మరోలా ఉంటే రైతు ఎలా నమ్మకం పెంచుకుంటాడు? ఆయిల్ పామ్ సాగు విస్తరణ కోసం రాష్ట్రాలు, రైతులు పెట్టుబడులు పెట్టిన తర్వాత దిగుమతి సుంకం వంటి కీలక విధానాలను మార్చడం వల్ల రైతుల్లో నమ్మకం దెబ్బతింటుంది” అని తుమ్మల అన్నారు.ఆయిల్ పామ్ రైతుల దీర్ఘకాలిక డిమాండ్ అయిన తాజా ఆయిల్ పామ్ గెలలకు (ఈఈఃఃు) టన్నుకు రూ.25,000 కనీస హామీ ధర కల్పించాలని తెలంగాణ ప్రభుత్వం కేంద్రాన్ని కోరుతోందని మంత్రి తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఈఈఃఃు ధర ప్రభుత్వం నిర్ణయించే విధానం ప్రకారం అమలవుతోందని, రైతులకు మరింత స్థిరమైన ధర భరోసా అవసరమని పేర్కొన్నారు.

“రైతు ఆదాయం పెంచుతామని చెప్పే కేంద్ర ప్రభుత్వం ముందుగా రైతు పండించిన పంటకు ధర భరోసా కల్పించాలి. విదేశీ దిగుమతులపై ఆధారపడే విధానాన్ని ప్రోత్సహిస్తూ దేశీయ రైతు ఉత్పత్తికి ధర లేకుండా చేయడం ఆత్మనిర్భర్ భారత్ స్ఫూర్తికే విరుద్ధం” అని మంత్రి అన్నారు.భారత్ తన వంట నూనెల అవసరాల్లో పెద్ద భాగాన్ని దిగుమతుల ద్వారా తీర్చుకుంటున్న నేపథ్యంలో, దేశీయ ఆయిల్ పామ్ సాగును బలోపేతం చేయడం కేవలం రైతు సంక్షేమానికే కాకుండా దేశ ఆహార, వ్యవసాయ భద్రతకు కూడా కీలకమని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్ తన వెజిటబుల్ ఆయిల్ అవసరాల్లో సుమారు మూడింట రెండొంతులు దిగుమతులపై ఆధారపడుతున్నట్లు తాజా నివేదికలు పేర్కొంటున్నాయి.“ఆత్మనిర్భర్ భారత్ అంటే విదేశీ దిగుమతులపై ఆధారపడటం కాదు.. దేశ రైతు ఉత్పత్తి చేసే నూనెను పెంచడం. రైతును బలోపేతం చేయకుండా దిగుమతులను చౌక చేయడం ద్వారా దేశం ఆత్మనిర్భర్ కాదు. దేశీయ రైతు నిలబడితేనే దేశం నిలబడుతుంది” అని తుమ్మల స్పష్టం చేశారు.తెలంగాణలో ఆయిల్ పామ్ సాగు విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషికి కేంద్రం సహకరించాల్సింది పోయి, రైతుల్లో అనిశ్చితి కలిగించే నిర్ణయాలు తీసుకోవడం సరికాదన్నారు. “తెలంగాణ రైతులు నమ్మకంతో ఆయిల్ పామ్ సాగులోకి వచ్చారు. ఆ నమ్మకాన్ని కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే. రైతు ప్రయోజనాల విషయంలో తెలంగాణ ప్రభుత్వం రాజీ పడదు. కేంద్రం తన నిర్ణయాన్ని పునఃసమీక్షించి, దేశీయ ఆయిల్ పామ్ రైతులకు రక్షణ కల్పించే విధానాన్ని తీసుకురావాలి” అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.దిగుమతి సుంకం తగ్గింపు నిర్ణయాన్ని తక్షణమే పునఃసమీక్షించాలని, దేశీయ ఆయిల్ పామ్ రైతులకు ధర భరోసా కల్పించేలా కేంద్రం స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని, లేని పక్షంలో ఈఈఃలకు టన్నుకు రూ.25,000 కనీస హామీ ధర కల్పించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని మంత్రి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

కరీంనగర్ జిల్లా నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవ ఏర్పాట్లపై సమీక్ష



కరీంనగర్24: ఈ నెల 30వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా కరీంనగర్ జిల్లా నూతన కలెక్టరేట్ భవనం ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లా ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్కు పలు సూచనలు చేయడం జరిగింది. ముఖ్యమంత్రి గారి పర్యటన సందర్భంగా భద్రత, ట్రాఫిక్ నియంత్రణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా ఏర్పాటు చేయనున్న హెలిప్యాడ్ను పరిశీలించారు. . నూతన కలెక్టరేట్లో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ ప్రాంగణంతో పాటు జిల్లా కలెక్టర్ ఛాంబర్, ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేసారు.ప్రారంభోత్సవం అనంతరం నూతన కలెక్టరేట్లో అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేయడం జరుగుతుంది. అనంతరం రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటనకు వెళతారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, లైబ్రరీ చైర్మన్ సత్తు మల్లేష్ తదితర ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతలు, అధికారులు పాల్గొన్నారు. నడం జరిగింది.

సుప్రీం తీర్పుతో దానంకు షాక్

మొదటిపేజీ తరువాయి...

విజయం సాధించిన దానం నాగేందర్ అనంతరం కాంగ్రెస్లో చేరారు. కాంగ్రెస్ టికెట్పై సికింద్రాబాద్ లోక్సభస్థానానికి కూడా పోటీ చేశారు. ఈ నేపథ్యంలో దానంపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్రెడ్డి, బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్రెడ్డి న్యాయస్థానాలను ఆశ్రయించారు.నెట్టు తెలివాటికి బాధ్యులైన వ్యక్తులు, అధికారులు ఎవరో గుర్తించడంతో పాటు, వారిపై తీసుకోవాల్సిన చర్యలను కమిటీ ప్రభుత్వానికి సిఫార్సు చేయనుంది. విచారణను త్వరితగతిన పూర్తి చేసి నివేదికను ప్రభుత్వానికి సమర్పించనుంది.

సుప్రీం తీర్పుతో దానంకు షాక్!

విచారణ అనంతరం తెలంగాణ హైకోర్టు దానంపై అనర్హత వేటు వేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. తాజాగా పిటిషన్ కొట్టివేసింది.

ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటాసుప్రీంకోర్టు తీర్పును సంపూర్ణంగా గౌరవిస్తున్నానని దానం నాగేందర్ తెలిపారు. చట్టపరమైన ప్రక్రియపై ఉన్న గౌరవంతోనే న్యాయపోరాటం చేశానని పేర్కొన్నారు. ఇక తన భవిష్యత్తును ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటానన్నారు. పదో షెడ్యూల్ నిబంధనల ప్రకారం కొంత ఊరట లభిస్తుందని భావించినందుకే చట్టపరంగా చేయాల్సిన ప్రయత్నాలన్నీ చేశానని తెలిపారు.

ఉపఎన్నికకు సిద్ధం

ఖైరతాబాద్ నియోజకవర్గానికి ఉపఎన్నిక అనివార్యమైన నేపథ్యంలో తాను సిద్ధంగా ఉన్నానని దానం ప్రకటించారు. ఖైరతాబాద్ ప్రజలతో తనకు దశాబ్దాలుగా అనుబంధం ఉందని.. రాబోయే ఉపఎన్నికల్లో ప్రజల్లోకి వెళ్లి వారి ఆశీర్వాదం కోరతానని చెప్పారు.

మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలి

హాస్టల్ ఆవరణ పరిశుభ్రంగా ఉండాలి
జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
గిరిజన సంక్షేమ శాఖ హాస్టల్ లో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



రాజన్న సిరిసిల్ల 24: విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ శాఖ హాస్టల్ లో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా అధికారులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ తనిఖీ చేశారు. విద్యార్థుల సంఖ్యను అడిగి తెలుసుకొని..వారి హాజరు రిజిస్టర్ పరిశీలించారు. మెనూ చార్ట్ పరిశీలించి.. కిచెన్ గోదాంలో బియ్యం, పప్పులు, కూరగాయలు ఇతర ఆహార పదార్థాలను నాణ్యతను తనిఖీ చేశారు. మెనూ ప్రకారం ఈ రోజు ఆహార పదార్థాలు సిద్ధంగా ఉన్నాయో పరిశీలించారు.అనంతరం వసతి గదులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. హాస్టల్ ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులు హాస్టల్ లో వసతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రణాళిక ప్రకారం చదవాలని, అనుకున్న లక్ష్యం చేరుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు.

గణేష్ నిమజ్జనం సేవల్లో హైడ్రా

మొదటిపేజీ తరువాయి...

కూకట్ పల్లి ఐడీఎల్ చెరువు అభివృద్ధి పనులు పూర్తవ్వనప్పటికీ.. గణేష్ నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా.. ఏకంగా 25 అడుగుల మేర చెరువును తవ్వి నిమజ్జనాలు సాఫీగా సాగేలా ఏర్పాట్లు చేసింది హైడ్రా. ఈ ఏర్పాట్లు ఇలా ఉండగా.. హుస్సేన్‌సాగర్‌తో పాటు నిమజ్జనం పెద్ద సంఖ్యలో జరిగే చెరువులలో హైడ్రా స్విమ్మర్లను రంగంలోకి దించింది. హుస్సేన్‌సాగర్లో మూడు షిఫ్టులలో చెరి 50 మంది చొప్పున మొత్తం 150 మంది స్విమ్మర్లను అందుబాటులోకి తెచ్చింది. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మరో 84 మంది స్విమ్మర్లను విధుల్లో ఉంచింది. వీరికి అదనంగా 51 డీఆర్ ఎఫ్ బృందాలు నిమగ్నమయ్యాయి. గణేష్ నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా మిగతా శాఖలతో కలిసి హైడ్రా చర్యలు తీసుకుంటోందని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు.

ఖైరతాబాద్ గణేష్ ఉత్సవాల్లో కేటీఆర్

సుఖసంతోషాలతో పండుగ జరుపుకోవాలి..

మొదటిపేజీ తరువాయి...

జీవించాలని కేటీఆర్ ఆకాంక్షించారు. నగరంలో శాంతిభద్రతలు, సామరస్యం ఎల్లప్పుడూ కొనసాగాలని కోరుకున్నారు.రాజకీయాలు ఎప్పుడూ ఉంటాయి.. పండుగలు అరుదుగా వస్తాయి అని కేటీఆర్ పేర్కొన్నారు. అందువల్ల రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పండుగలను కుటుంబ సభ్యులు, పిల్లాపాపలతో కలిసి ఆనందంగా జరుపుకోవాలని కోరారు. వినాయక చవితి సందర్భంగా ఖైరతాబాద్ గణేష్ ఉత్సవాలకు హాజరైన భక్తులందరికీ, ఉత్సవ నిర్వాహకులకు కేటీఆర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

ఎన్నికల సంఘం యాప్ పైమరోసారి వివాదం..

మొదటిపేజీ తరువాయి...

ఎన్నికల సంఘం తీసుకొచ్చిఈసీఐ ఛీప్ సాఫ్ట్‌వేర్‌పై మళ్లీ తీవ్ర వివాదం చెలరేగింది. కొత్త ఓటర్ల చేరిక, పేర్ల తొలగింపు వంటి నిర్ణయాలు ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ స్థాయిలోనే జరుగుతున్నాయని, మిగతా ఇద్దరు కమిషనర్లకు సమాచారం కూడా అందడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ ఆ సాఫ్ట్‌వేరు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గోవాలోప్రత్యేక సమగ్ర సవరణ (ూ×=) సమయంలో కొన్ని పేర్లపై సాఫ్ట్‌వేర్ అభ్యంతరాలు చూపింది. క్షేత్రస్థాయిలో సరిగ్గా పరిశీలించిన తర్వాత 97 మంది ఓటర్లు అర్హులేనని స్థానిక అధికారులు నిర్ధారించారు. కానీ వారి పేర్లను తిరిగి చేర్చేందుకు అవసరమైన రోల్బ్యాక్ సౌకర్యం యాప్లో లేదు. దీంతో గోవా ప్రధాన ఎన్నికల అధికారి ఢిల్లీలోని ఎన్నికల సంఘానికి పదేపదే అభ్యర్థనలు పంపారు. అయినా అనుమతి రాకపోవడంతో ఆ పేర్లు జాబితాలోకి రాలేకపోయాయి. యాప్పై పూర్తి నియంత్రణ ఢిల్లీ వద్దే ఉందని సమాచారం. ఓటరు జాబితాలో పేరు లేకపోతే కేవలం ఓటు మాత్రమే కాదు... గోవా మెడిక్లెయిమ్ పథకం కింద డయాలసిస్, గుండె శస్త్రచికిత్స, అవయవ మార్పిడి, కీమోథెరపీ వంటి కీలక చికిత్సలకు కూడా అవకాశం దక్కదు. ఈ పథకం రాష్ట్ర ఓటర్లకే పరిమితం కావడంతో నిరుపేదలు తీవ్ర ఇబ్బందుల్లో పడుతున్నారని థరూర్ ఆందోళన వ్యక్తం చేశారు. తన సోషల్ మీడియా పోస్టులో ఆయన “ఇది కేవలం రాజకీయ సమస్య కాదు. పౌరుల ప్రాథమిక హక్కులు, ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయి. ఇలాంటి అమానుష వ్యవస్థను కొనసాగించకూడదు. ఎన్నికల సంఘం వెంటనే క్షమాపణ చెప్పి, ఈ సాఫ్ట్‌వేరన్ను రద్దు చేయాలి. జరిగిన నష్టాన్ని సరిదిద్దాలి” అని స్పష్టం చేశారు.

మహేశ్ గౌడ్, అద్దంకి దయాకర్ లపై పరువునష్టం పిటిషన్లను కోర్టు స్వీకరించింది: హరీశ్ రావు

ఈ విషయంలో సెప్టెంబర్ 30న తన స్టేట్మెంట్ రికార్డు చేసేందుకు కోర్టు అనుమతించిందని వెల్లడించారు. నాంపల్లి కోర్టు వద్ద మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు, ప్రజా సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే తమపై ఈ తరహా నీచమైన నిందలు వేస్తున్నారని హరీశ్ ఆరోపించారు. అధికారంలోకి వచ్చి ఇన్నాళ్లైనా అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ నియామకం చేపట్టకపోవడం దారుణమని అన్నారు. సభా హక్కుల ఉల్లంఘన నోటీసులను కూడా స్పీకర్ పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ అనర్హత వ్యవహారంలో సుప్రీంకోర్టు వెలువరించిన ఆదేశాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చెంపపెట్టు లాంటివని అభివర్ణించారు. లోక్సభలో రాజ్యాంగ సంరక్షకుడిగా మాట్లాడే రాహుల్ గాంధీ, తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేలతో తక్షణమే రాజీనామాలు చేయించాలని డిమాండ్ చేశారు. ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలను కాపాడేందుకు స్పీకర్ ప్రయత్నించారని, అయితే పార్టీ మారిన ఎమ్మెల్యేలందరికీ సుప్రీంకోర్టు తీర్పుతో అనర్హత వేటు తప్పదని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ఫిరాయింపు నేతలు రాజీనామాలు చేసి ప్రజా తీర్పును కోరాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన ఎన్నికల సంఘమే నిరంకుశంగా మారుతున్నది

మొదటిపేజీ తరువాయి...



ఆరోపించారు. ఇప్పుడు ఆ కుమ్మక్కులోకి ఎన్నికల సంఘం కూడా చేరుతున్నట్టుగా కనిపిస్తున్నదని వ్యాఖ్యానించారు. ప్రపంచ పటాలు పరిశీలించండి. ఈ వ్యవహారం పై బీఆర్ఎస్ న్యాయస్థానాల్లోనూ, ప్రజల మధ్యనూ పోరాడుతుందని స్పష్టం చేశారు. చట్టవిరుద్ధంగా తొలగించిన ప్రతి ఓటును తిరిగి చేర్పిస్తామని ప్రకటించారు. చివరగా ఆయన తన రాజకీయ సందేశాన్ని మరోసారి స్పష్టం చేస్తూ తెలంగాణలో ఒకే ఒక్క 'సార్' ఉన్నారు. అది కేసీఆర్ సార్. ప్రజలకు ఆయనపై ఉన్న ప్రేమను ఏ 'ఎస్ఐఆర్' కూడా ఓడించలేదు' అని అన్నారు.

దాస్యం వినయ్ భాస్కర్ ని పరామర్శించిన మాజీ మంత్రి సత్యవతి రాథోడ్



హన్మకొండ24: వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో పైకప్పు పెచ్చులు ఊడి గాయపడిన బాధితులను పరామర్శించేందుకు వెళ్లిన మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ ని పోలీసులు అడ్డుకోవడంతో ఆయనకు కాలు, చేతికి గాయాలయ్యాయి. చికిత్స అనంతరం హన్మకొండలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ సత్యవతి రాథోడ్ పరామర్శించారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ..“వినయ్ భాస్కర్ .. ఉద్యమ నాటి గుర్తులను మళ్లీ గుర్తు చేశారు. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న మీకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. ప్రజల కోసం పోరాటాన్ని మరింతయూ కొనసాగించాలి” అని అన్నారుఈ సందర్భంగా పోలీసులు తన కడుపులో తన్నారని, అడ్డుకునే క్రమంలో దాడి చేయడంతో గాయాలయ్యాయని దాస్యం వినయ్ భాస్కర్ సత్యవతియ్ రాథోడ్ కి వివరించారుప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని సత్యవతి రాథోడ్ స్పష్టం చేశారుఈ కార్యక్రమంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి , మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ , పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

గణపతికి ఘన వీడ్కోలు



వనపర్తి24: నిమజ్జనాన్ని పురస్కరించుకుని అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సతీష్ యాదవ్ ఆధ్వర్యంలో నాయకులతో కలిసి పలు గణపతి విగ్రహాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదటగా పాలిటెక్నిక్ కళాశాల ఎదుట ఏర్పాటు చేసిన మహాగణపతిని దర్శించుకున్న అఖిలపక్ష బృందానికి నిర్వాహకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అక్కడ పూజ అనంతరం హనుమాన్ టేకిడి, సాయినగర్ కాలనీ, జింగిడిపురం తదితర ప్రాంతాల్లోని గణపతి విగ్రహాలను దర్శించుకుని పూజలు చేసి వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చర్ల చందర్, మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కిరణ్కుమార్, అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డాక్టర్ సతీష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకుడు కొత్తగొల్ల శంకర్, బీజేపీ నాయకులు రవి, రామస్వామి, సాయికుమార్, శివకుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.ఉదయం న్యూస్ వనపర్తినిమజ్జనాన్ని పురస్కరించుకుని అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సతీష్ యాదవ్ ఆధ్వర్యంలో నాయకులతో కలిసి పలు గణపతి విగ్రహాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదటగా పాలిటెక్నిక్ కళాశాల ఎదుట ఏర్పాటు చేసిన మహాగణపతిని దర్శించుకున్న అఖిలపక్ష బృందానికి నిర్వాహకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అక్కడ పూజ అనంతరం హనుమాన్ టేకిడి, సాయినగర్ కాలనీ, జింగిడిపురం తదితర ప్రాంతాల్లోని గణపతి విగ్రహాలను దర్శించుకుని పూజలు చేసి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చర్ల చందర్, మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కిరణ్కుమార్, అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డాక్టర్ సతీష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకుడు కొత్తగొల్ల శంకర్, బీజేపీ నాయకులు రవి, రామస్వామి, సాయికుమార్, శివకుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు

కలెక్టర్ కె.హరిత



జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 24: గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధికి అవసరమైన పనులను గ్రామసభల్లో గుర్తించి, ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత సూచించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, డీఆర్‌డీఏ ఏపీవోలు, సాంకేతిక సహాయకులు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.

వీబీజీ రామ్‌జీ పథకం కింద గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించి, గ్రామసభల ద్వారా తీర్మానాలు చేయాలని తెలిపారు. గ్రామాల్లో జనాభా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను ముందుగానే గుర్తించి పనులు చేపట్టాలని



370 రకాల పనులకు అవకాశం...

వీబీజీ రామ్‌జీ పథకం కింద సుమారు 370 రకాల పనులు చేపట్టేందుకు అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. అంగన్‌వాడీ, గ్రామ పంచాయతీ, వీఓ భవనాల నిర్మాణం, అదనపు గదులు, పాఠశాలల్లో మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణం, మురుగుకాలువలు తదితర వసతులు చేపట్టవచ్చన్నారు. జలసిరి పథకం ద్వారా నీటి కుంటలు, ఊట కుంటలు, పంట కుంటలు వంటి వసతులను కూడా చేపట్టవచ్చని పేర్కొన్నారు. ప్రజలు, విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను గుర్తించాలని, గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌లు కీలక పాత్ర పోషించాలని కలెక్టర్ అన్నారు. ఇప్పటికే మంజూరైన పనులను త్వరగా పూర్తిచేసేలా సర్పంచ్‌లు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో అభివృద్ధి వసతులను ముందుకు తీసుకెళ్లాలని ఆదేశించారు.అనంతరం గ్రామాల పారిశుధ్యం, స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా నిర్మించిన మరుగుదొడ్ల వినియోగంపై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నిమజ్జన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి



జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 24: వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ కె.హరిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని గోడవెల్లి వద్ద పెద్దవాళ్ల వినాయక నిమజ్జన ప్రదేశాన్ని మండల అధికారి లోకేశ్వర్‌రావు, తహసీల్దార్ రియాజ్‌అలీ, మున్సిపల్ కమిషనర్ అంజయ్య, మున్సిపల్ వైర్‌పర్సన్ మెంగ్రే ఆకాష్‌తో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వినాయక విగ్రహాలను తీసుకొచ్చే మార్గం వర్షాల కారణంగా బురదమయంగా మారిందని, రహదారిపై ఏర్పడిన గుంతలను వెంటనే పూడ్చాలని సూచించారు. నిమజ్జన ప్రదేశంలో తగినంత వెలుతురు ఉండేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే జనరేటర్‌ను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.వాగులో నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. నిమజ్జన ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. నిమజ్జన ప్రదేశంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.కార్యక్రమంలో రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు

అక్టోబర్ 1 వరకు వయోవృద్ధుల సంక్షేమం, సాధికారత వారోత్సవాలు



జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 24: అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఈ నెల 24 నుంచి అక్టోబర్ 1 వరకు వయోవృద్ధుల సంక్షేమం, సాధికారత వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ కె.హరిత తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం వికలాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్ల సాధికారత శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాలను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ‘సుదీర్ఘ జీవితాల కోసం వ్యవస్థలను పునరాలోచించడం’ అనే నినాదంతో వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ నెల 25న వయోవృద్ధుల ఆరోగ్యం, శ్రేయస్సు దినోత్సవం, 26న వృద్ధాశ్రమాల కోసం సామర్థ్య నిర్మాణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. 28న సైబర్ భద్రత, డిజిటల్ అక్షరాస్యత, వయోవృద్ధులపై జరిగే దుర్వినియోగం నుంచి రక్షణపై అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. 29న తరాల మధ్య అనుబంధం, అభ్యాస దినోత్సవం, 30న చురుకైన వృద్ధాప్యం, ఆరోగ్య శ్రేయస్సు, తరాల మధ్య నడక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 28న సైబర్ భద్రత, డిజిటల్ అక్షరాస్యత, వయోవృద్ధులపై జరిగే దుర్వినియోగం నుంచి రక్షణపై అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. 29న తరాల మధ్య అనుబంధం, అభ్యాస దినోత్సవం, 30న చురుకైన వృద్ధాప్యం, ఆరోగ్య శ్రేయస్సు, తరాల మధ్య నడక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 28న సైబర్ భద్రత, డిజిటల్ అక్షరాస్యత, వయోవృద్ధులపై జరిగే దుర్వినియోగం నుంచి రక్షణపై అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. వయోవృద్ధులకు అవసరమైన సహాయం, నమాచారం, సేవల కోసం ఎల్డర్ లైన్ 14567ను సంప్రదించాలని సూచించారు

ఆభరణాల కోసమే వృద్ధురాలి హత్య

వివరాలు వెల్లడించిన ఎస్పీ నితికా పంత్



జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 24: బంగారు ఆభరణాల కోసం 80 ఏళ్ల వృద్ధురాలిని హత్య చేసిన ఘటనలో ప్రధాన నిందితుడితో పాటు, ఆభరణాల విక్రయానికి సహకరించిన మరో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి 4 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.1,500 నగదు, రక్తపు మరకలు ఉన్న బండరాయిని స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ నితికా వంత్ ఐపీఎస్ తెలిపారు.బంధువే వధకం పన్నాడు..ఆసిఫాబాద్ మండలం బూరుగూడ గ్రామానికి చెందిన మేకర్తి మల్లక్క (80) భర్త సాంబయ్య. ఆమె ఇంట్లో ఒంటరిగా నివసించేది. ఈ విషయం తెలిసిన ఆమె సమీప బంధువు మేకర్తి ధనుంజయ్ (34) ఆమె వద్ద బంగారు ఆభరణాలు ఉన్నట్లు గుర్తించాడు. తన వ్యక్తిగత అవసరాలకు డబ్బు కావడంతో వాటిని దొంగిలించాలని పథకం వేశాడు. అయితే తాను బంధువు కావడంతో మల్లక్క తనను గుర్తించే అవకాశం ఉందని భావించి ఆమెను హత్య చేయాలని నిర్ణయించుకున్నాడు. బండరాయితో దాడి..ఆగస్టు 30న రాత్రి 10.30 గంటల సమయంలో మల్లక్క ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో ధనుంజయ్ లోపలికి ప్రవేశించాడు. అక్కడ ఉన్న బండరాయితో ఆమె తలపై బలంగా కొట్టి హత్య చేశాడు. అనంతరం ఆమె చెవులకు ఉన్న బంగారు కమ్మలను తీసుకున్నాడు. బీరువాను పగులగొట్టి ఇతర విలువైన వస్తువుల కోసం వెతికాడు. మృతదేహాన్ని ఎవరూ గుర్తించకుండా ఉండేందుకు మరో గదిలో వంట చెరకు కోసం ఉంచిన కర్రలతో కప్పి అక్కడి నుంచి పరారయ్యాడు.ఆభరణాల విక్రయానికి సహకారం..హత్య అనంతరం ధనుంజయ్ వద్ద ఉన్న బంగారు కమ్మలను విక్రయించేందుకు ఆసిఫాబాద్‌లోని మహావీర్ కలెక్షన్స్‌లో పనిచేస్తున్న నామేవత్ ప్రవీణ్ (22) సహకరించినట్లు పోలీసులు తెలిపారు. రావర్తి మహేష్ (28) ఆభరణాలను తన వద్ద ఉంచుకున్నాడని, వాటి విక్రయం ద్వారా వచ్చిన నగదును ధనుంజయ్ పొందినట్లు దర్యాప్తులో వెల్లడైందని ఎస్పీ తెలిపారు.

ముగ్గురి అరెస్టు..

ఈ కేసులో ప్రధాన నిందితుడు మేకర్తి ధనుంజయ్‌తో పాటు నామేవత్ ప్రవీణ్, రావర్తి మహేష్‌లను పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి 4 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.1,500 నగదు, రక్తపు మరకలు ఉన్న బండరాయిని స్వాధీనం చేసుకున్నారు.కేసును వేగంగా ఛేదించి నిందితులను అరెస్టు చేయడంలో ప్రతిభ కనబరిచిన ఆసిఫాబాద్ డీఎస్పీ బి.అశోక్, టౌన్ సీఐ బి.రవికుమార్, ఏఎస్ఐ భోజ గౌడ్, కానిస్టేబుళ్లు ప్రేమ్‌కుమార్, శేషారావు, సాగర్‌లను ఎస్పీ నితికా వంత్ అభినందించారు. అనుమానాస్పద వ్యక్తులు, అక్రమ కార్యకలాపాలను గుర్తించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు.

ఆదివాసీ గ్రామాల అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి అభినందనీయం

కాంగ్రెస్ పార్టీ సిరికొండ మండల అధ్యక్షుడు కంచం లక్ష్మణ్



జననినాదం,సిరికొండ 24:ఆదివాసీ గ్రామాల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ డీసీసీ అధ్యక్షుడు వెడ్మ భోజ్జు పటేల్ సేవలు అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ సిరికొండ మండల అధ్యక్షుడు కంచం లక్ష్మణ్ అన్నారు. గురువారం ఎమ్మెల్యేను కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆదివాసీ గ్రామాల్లో విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు అటవీశాఖ అధికారుల నుంచి ఎదురవుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే అసెంబ్లీ దృష్టికి తీసుకెళ్లారని తెలిపారు. గ్రామాల అభివృద్ధి పనులకు అడ్డంకులు లేకుండా చర్యలు తీసుకోవాలని సభలో ప్రస్తావించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆదివాసీ గ్రామాలకు మౌలిక వసతులు కల్పించేందుకు ఎమ్మెల్యే ఇదే విధంగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిమ్మ సర్పంచ్ పెందూర్ జంగుబాయి, బండు పటేల్, మాజీ జడ్పీటీసీ కుంరం చంద్రకళ రఘూరామ్, మాజీ అధ్యక్షుడు షేక్ ఇమామ్, మాజీ సర్పంచ్ పెందూర్ అనిల్, రాజ్‌గోండ్ సేవా సమితి అధ్యక్షుడు యాదవ్‌రావు, సామాజిక కార్యకర్త షేక్ అలాం, మెస్రం విశ్వనాథ్, రాథోడ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

బై బై గణేష్.. భక్తిశ్రద్ధలతో నిమజ్జనం



జననినాదం, తిర్యాణి24: మండలంలోని రొంపల్లి పంచాయతీ పరిధి రాంచందర్‌గూడలో శివసాయి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి నిమజ్జనాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం గణనాథుడిని ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన లడ్డూ వేలం పాటలో కనక రామకృష్ణ లడ్డూను రూ. 15501లకు కైవసం చేసుకున్నారు. వినాయకుడి పంచని కోరెంగా కిరణ్ రాగిణి రూ. 1201 లకు దక్కించుకున్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు మెస్రం మధుకర్, పంద్రం శివ, పంద్రం శివకృష్ణ, కోర్వేత భీమ్రావు, కోర్వేత వెంకటేష్, కొడప శ్రీనివాస్, లాలు, వసంత్‌రావు, సాగర్, తిరుపతి, సునీల్, మహిళలు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



జననినాదం,మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబరు 24: ఖరీఫ్ సీజన్ లో జిల్లాలోని రైతులకు ధాన్యం కొనుగోలుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ లతో కలిసి మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని సుమారు 1 లక్ష 80 వేల మంది రైతులకు సంబంధించి రైతు సమోదు, డిజిటల్ క్రాప్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని, రైతు సమోదు ప్రక్రియను క్లస్టర్ల వారీగా చేవట్టాలని తెలిపారు. ఈ అంశాలపై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి , ఎలాంటి పొరపాట్లు లేకుండా రైతుల వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం సకాలంలో కొనుగోలు చేసేలా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అవసరమైన మౌలిక వసతులు, గన్నీ సంచులు, తూకం యంత్రాలు, టార్పాలిన్లు, హమాలీలు, రవాణా తదితర ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలులో నాణ్యతా ప్రమాణాలు, తేమ శాతం, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, రైతులకు ముందుగానే నాణ్యత ప్రమాణాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన వివరాలను ఆన్‌లైన్‌లో సక్రమంగా నమోదు చేసి, రైతులకు చెల్లింపులు నిర్ణీత సమయంలో జరిగేలా పర్యవేక్షించాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల పర్యవేక్షణ, కొనుగోలు ప్రక్రియను నిబంధనల ప్రకారం నిర్వహించడం, ధాన్యం సేకరణ, నిల్వలు, మిల్లులకు తరలింపు తదితర అంశాలను కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించి, ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధర పొందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి



అంగన్‌వాడీ టీచర్ హంషా

వాయిపేట్‌లో పోషకాహారంపై అవగాహన కార్యక్రమం

జన నినాదం, సిరికొండ 24: గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లులు పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అంగన్‌వాడీ టీచర్ హంషా అన్నారు. పోషణ మాసంలో భాగంగా గురువారం వాయిపేట్ గ్రామంలో ఆహారంలో వైవిధ్యం, ప్రోటీన్లతో కూడిన పోషకాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉండేందుకు రోజువారీ ఆహారంలో పోషక విలువలు కలిగిన వివిధ రకాల పదార్థాలను చేర్చుకోవాలన్నారు. ముఖ్యంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అవసరమైన ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు అందేలా చూసుకోవాలని, అంగన్‌వాడీ టీచర్లు తల్లులకు పోషకాహార ప్రాధాన్యతను వివరించడంలో చొరవ చూపాలన్నారు. కార్యక్రమ వివరాలను ‘పోషణ్ జన్ ఆందోళన్’ పోర్టల్ డ్యాష్‌బోర్డులో నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది, గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

ఏరు గొప్ప..... ఊరు దిబ్బ.....!

ఇందిరానగర్‌లో ఇండ్ల మధ్యఅపరిశుభ్రత

డ్రైనేజీలో నిండిన మురుగునీరు... దుర్గంధంతోఉక్కిరిబిక్కిరి

దోమలబెడదతో ప్రజల అవస్థలు.. పట్టించుకోని అధికారులు

ఏళ్లుగా సమస్య ఉన్న పరిష్కారానికి నోటుకోని వైనం



జననినాదం,వాంకిడి,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి24:

మండల కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీలో పారిశుధ్య పరిస్థితులు అధ్వానంగా మారాయి. ఇండ్ల మధ్య సరైన మురికికాలువల వ్యవస్థ లేకపోవడంతో వర్షపు నీటితో పాటు మురుగునీరు ఎక్కడికక్కడ నిలిచిపోతోంది. డ్రైనేజీ కాలువలు మురుగుతో నిండిపోయి ప్రవాహం నిలిచిపోవడంతో తీవ్ర దుర్గంధం వెదజల్లుతోంది. ఫలితంగా కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

దోమలకు నిలయంగా..

కాలనీలోని మురికికాలువల్లో మురుగునీరు రోజుల తరబడి నిల్వ ఉండటంతో దోమలకు ఆవాసాలుగా మారుతున్నాయి. సాయంత్రం అయిందంటే చాలు దోమల బెడదతో ప్రజలు బయటకు రావడానికి జంకుతున్నారు. రాత్రివేళ దోమల తీవ్రత మరింత పెరగడంతో చిన్నారులు, వృద్ధులు నిద్రలేని రాత్రులు గడపాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమల కారణంగా జ్వరాలు, ఇతర అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని చెబుతున్నారు.

ఏళ్లుగా ఇదే దుస్థితి..

ఇందిరానగర్‌లో ఈ సమస్య కొత్తదేమీ కాదని స్థానికులు పేర్కొంటున్నారు. గత దశాబ్దానికి పైగా మురికికాలువల్లో మురుగునీరు నిల్వ ఉంటున్నా శాశ్వత పరిష్కారం లభించడం లేదని వాపోతున్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని చెబుతున్నారు. వర్షపు నీరు, మురుగునీరు కలిసి రహదారులపైకి చేరడంతో నడిచేందుకు కూడా ఇబ్బందులు

డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని గతంలో పలుమార్లు గ్రామపంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయిందని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. మురికికాలువలను శుభ్రం చేయడంతో పాటు సరైన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. సమస్యను పట్టించుకోకపోవడంతో రోజురోజుకూ పారిశుధ్య పరిస్థితులు దిగజారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

దుర్గంధంతో ఇబ్బందులు..

ఇళ్ల ముందు ఉన్న డ్రైనేజీ కాలువల్లో మురుగునీరు నిలిచిపోవడంతో పరిసర ప్రాంతమంతా దుర్వాసన వ్యాపిస్తోంది. దీంతో ఇళ్ల నుంచి బయటకు వచ్చి ఆరు బయట నిలబడలేని పరిస్థితి నెలకొందని స్థానికులు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మురికికాలువలను శుభ్రం చేయడంతో పాటు శాశ్వత డ్రైనేజీ వ్యవస్థకు చర్యలు చేపట్టి కాలనీవాసుల సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

పరిశుభ్రతపై దృష్టి సారించాలి..

ఎరు గొప్ప.. ఊరు దిబ్బ!

ఇందిరానగర్‌లో ఇండ్ల మధ్య అపరిశుభ్రత

డ్రైనేజీలో నిండిన మురుగునీరు.. దుర్గంధంతో ఉక్కిరిబిక్కిరి

దోమల బెడదతో ప్రజల అవస్థలు.. పట్టించుకోని అధికారులు

ఏళ్లుగా సమస్య ఉన్నా పరిష్కారానికి నోచుకోని వైనం

వాంకిడి: మండల కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీలో పారిశుధ్య పరిస్థితులు అధ్వానంగా మారాయి. ఇండ్ల మధ్య సరైన మురికికాలువల వ్యవస్థ లేకపోవడంతో వర్షపు నీటితో పాటు మురుగునీరు ఎక్కడికక్కడ నిలిచిపోతోంది. డ్రైనేజీ కాలువలు మురుగుతో నిండిపోయి ప్రవాహం నిలిచిపోవడంతో తీవ్ర దుర్గంధం వెదజల్లుతోంది. ఫలితంగా కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

దోమలకు నిలయంగా..

కాలనీలోని మురికికాలువల్లో మురుగునీరు రోజుల తరబడి నిల్వ ఉండటంతో దోమలకు ఆవాసాలుగా మారుతున్నాయి. సాయంత్రం అయిందంటే చాలు దోమల బెడదతో ప్రజలు బయటకు రావడానికి జంకుతున్నారు. రాత్రివేళ దోమల తీవ్రత మరింత పెరగడంతోచిన్నారులు, వృద్ధులు నిద్రలేని రాత్రులు గడపాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమల కారణంగా జ్వరాలు, ఇతర అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని చెబుతున్నారు.

ఏళ్లుగా ఇదే దుస్థితి..

ఇందిరానగర్‌లో ఈ సమస్య కొత్తదేమీ కాదని స్థానికులు పేర్కొంటున్నారు. గత దశాబ్దానికి పైగా మురికికాలువల్లో మురుగునీరు నిల్వ ఉంటున్నా శాశ్వత పరిష్కారం లభించడం లేదని వాపోతున్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని చెబుతున్నారు. వర్షపు నీరు, మురుగునీరు కలిసి రహదారులపైకి చేరడంతో నడిచేందుకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి...

అధికారులకు విన్నవించినా..

డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని గతంలో పలుమార్లు గ్రామపంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయిందని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. మురికికాలువలను శుభ్రం చేయడంతో పాటు సరైన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. సమస్యను పట్టించుకోకపోవడంతో రోజురోజుకూ పారిశుధ్య పరిస్థితులు దిగజారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

దుర్గంధంతో ఇబ్బందులు..

ఇళ్ల ముందు ఉన్న డ్రైనేజీ కాలువల్లో మురుగునీరు నిలిచిపోవడంతో పరిసర ప్రాంతమంతా దుర్వాసన వ్యాపిస్తోంది. దీంతో ఇళ్ల నుంచి బయటకు వచ్చి ఆరు బయట నిలబడలేని పరిస్థితి నెలకొందని స్థానికులు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మురికికాలువలను శుభ్రం చేయడంతో పాటు శాశ్వత డ్రైనేజీ వ్యవస్థకు చర్యలు చేపట్టి కాలనీవాసుల సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

పారిశుద్ధ సమస్యను పరిష్కరించాలి...

దుర్గం దిన్ కర్ కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి



"వాంకిడి మండల కేంద్రంలోని ఇందిరానగర్‌లో నెలకొన్న పారిశుధ్య సమస్యలు అత్యంత ఆందోళనకరంగా ఉన్నాయి. ఇళ్ల మధ్య మురికికాలువలు సక్రమంగా లేకపోవడంతో మురుగునీరు నిలిచిపోయి తీవ్ర దుర్గంధం వెదజల్లుతోంది. డ్రైనేజీలు మురుగుతో నిండిపోవడంతో దోమలు విపరీతంగా పెరిగి ప్రజలు అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు దోమల బెడదతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.అధికారులు స్పందించి పారిశుధ్య సమస్యను పరిష్కరించాలి.

కాలం మారినా.. స్నేహం మారలేదు..!

ఘనంగా మ్యాన రాజు జన్మదిన వేడుకలు



జననినాదం, తిర్యాణి 24: మండలానికి చెందిన బాల్యమిత్రుడు మ్యాన రాజు పుట్టినరోజు వేడుకలను గంభీరావుపేటకు చెందిన దాసరి కొండ రాజేందర్ ఆధ్వర్యంలో మిత్రులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి రాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ మిత్రులంతా ఆత్మీయంగా వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ బాల్యంలో మొదలైన స్నేహానికి వయసుతో సంబంధం లేదని, కాలం గడిచినా మిత్రుల మధ్య అనుబంధం చెక్కుచెదరదన్నారు. స్నేహితుడి పుట్టినరోజును అందరం కలిసి జరుపుకోవడం ఆనందంగా ఉందని, మిత్రుడి సంతోషాన్ని తమ సంతోషంగా భావించడమే నిజమైన స్నేహానికి నిదర్శనమన్నారు. మ్యాన రాజు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య

జననినాదం,మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబరు 24: జిల్లాలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో గృహ నిర్మాణ శాఖ పి.డి., డిఈఈలు, ఎఈలతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ప్రస్తుత పరిస్థితి, నిర్మాణ దశలను, పూర్తికి అవసరమైన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం దసరా పండుగ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 1 లక్ష ఇందిరమ్మ ఇండ్లను గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో, జిల్లాకు 2 వేల 547 ఇందిరమ్మ ఇండ్లు చివరి దశ వరకు పూర్తి చేయవలసిన లక్ష్యం నిర్దేశించడం జరిగిందని తెలిపారు. ఈ లక్ష్యాన్ని దసరా పండుగ లోపు తప్పనిసరిగా పూర్తి చేసేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. నిర్మాణ పనులలో ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించి, లబ్ధిదారులతో సమన్వయం చేసుకుంటూ పనులను వేగవంతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



జిల్లాలో అటవీ ప్రాంత సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

జననినాదం,మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబరు 24: జిల్లాలో అటవీ ప్రాంత సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ధరణి ఫంక్షన్ హాల్ లో అటవీ, గిరిజన సంక్షేమ, స్వచ్ఛంద సంస్థలకు ఏర్పాటు చేసిన 2 రోజుల సమావేశానికి కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ఎస్.శాంతారామ్, ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి మంద మకరందు, మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాల అటవీ అధికారులు రాహుల్ కిషన్ జాదవ్, బాలమణి, సుశాంత్ సుఖదేవ్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అడవిని రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని తెలిపారు. అటవీ ప్రాంతాలలో నివసించే ఆదివాసి గిరిజన ప్రజల ఆహారం, మందులు, వెదురు ఉత్పత్తులు, అటవీ ప్రాంతాలలో సాగు చేస్తే పండ్లను విక్రయించేందుకు, ఇతర అవసరాల కోసం బయటకు రావలసి ఉంటుందని, తద్వారా ఆదాయం పొందుతారని తెలిపారు. అటవీ ప్రాంతాలలో నివసించే ప్రజల జీవనం, సంక్షేమం కొరకు అడవి నుండి ఇతర ప్రాంతాలకు తరలింపులో నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. కనీస మౌలిక సదుపాయాలు, హాబిటేషన్ల అభివృద్ధి, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అటవీ ఆక్రమణ జరగకుండా నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేయాలని తెలిపారు. జాతీయ వన్యప్రాణుల ఉద్యానవనాలు, అభయారణ్యాలు, నిషేధిత అటవీ ప్రాంతాలలో నిబంధనలు కఠినంగా అమలు చేయాలని, ఈ క్రమంలో ఎవరైనా



అటవీ శాఖ నిబంధనలు ఉల్లంఘించినట్లయితే అటవీశాఖ అధికారులదే పూర్తి బాధ్యత ఉంటుందని తెలిపారు. పర్యాటక రంగ అభివృద్ధిలో భాగంగా జిల్లాలోని అటవీ ప్రాంతాలలో జంగల్ సఫారీ ఏర్పాటు చేయడం జరిగిందని, ఆయా ప్రాంతాల అభివృద్ధిపై అటవీ శాఖ ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. నిర్దేశిత అటవీ ప్రాంతంలో ఎలాంటి ఆక్రమణలు జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గిరిజన సంఘాల ప్రతినిధులతో మాట్లాడి అవసరమైన చర్యలు చేపట్టాలని, గిరిజన ప్రజల జీవన ప్రమాణాల అభివృద్ధికి సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



పోశెట్టి పోరాట స్ఫూర్తి భావితరాలకు ఆదర్శం

సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి మిట్టపల్లి వెంకటస్వామి

బెల్లంపల్లి సీపీఐ కార్యాలయంలో పోశెట్టి 45వ వర్ధంతి



జననినాదం, బెల్లంపల్లి 24: తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు పోతుగంటి పోశెట్టి పోరాట స్ఫూర్తి, ప్రజా సేవలు భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయని సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి మిట్టపల్లి వెంకటస్వామి అన్నారు. పోశెట్టి 45వ వర్ధంతిని గురువారం బెల్లంపల్లిలోని సీపీఐ పట్టణ కార్యాలయంలో నిర్వహించారు. ముందుగా పోశెట్టి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన నివాళి గీతాన్ని కుమారుడు పోతుగంటి అశోక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ బెల్లంపల్లిలో సీపీఐకి బలమైన పునాది వేయడంలో పోశెట్టి కీలక పాత్ర పోషించారని, పార్టీని బెల్లంపల్లికి తీసుకురావడంతో పాటు నాయకులను తీర్చిదిద్ది, కార్యకర్తలను సమీకరించి పార్టీని బలోపేతం చేశారని తెలిపారు. ప్రజా సమస్యలపై పోరాడుతూ, ప్రజల కోసం నిరంతరం పనిచేసిన పోశెట్టి సేవలను నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన అన్నారు. ఆసిఫాబాద్ సమితికి మూడుసార్లు ఉపాధ్యక్షుడిగా, ఒకసారి అధ్యక్షుడిగా, చాకేపల్లికి వరుసగా నాలుగుసార్లు ఏకగ్రీవ సర్పంచ్‌గా పనిచేసి ప్రజలకు సేవలందించారని పేర్కొన్నారు. పోశెట్టి ఉద్యమ జీవితం, ప్రజా సేవలను భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో నివాళి గీతాన్ని రూపొందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి, సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్, తాండూరు మండల కార్యదర్శి కొండు బానేష్, జిల్లా సమితి సభ్యుడు గుండా చంద్రమాణిక్యం, బీకేఎంయూ జాతీయ సమితి సభ్యుడు అక్కేపల్లి బాపు, దాసరి తిరుపతిగౌడ్, బొంకురి రామచందర్, స్వామిదాస్, ఇనుముల రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Ownedby **JADAV ROHIDAS,** and Printed at RATNA GRAPHICS Printing press (Name&Adress) 2-3-703/7,Tirumalanagar colony,amberpet,policeline,Hyderabad,Telangana-500013 Published from H.No 12-27 Village;FatkalMangi,Mandal;Lingapur, Kumrambheem Asifabad, Adilabad,Mancherial,TELANGANA-504293.**Editor: JADAV ROHIDAS.RNI NO:TGTEL/25/A0870, Email: jananinadam@gmail.com**.Phone no:9550100197,9490111460